# విజ్ఞానశాస్త్ర పాఠ్య ప్రణాళిక

1. 'కరిక్యులం' అనే ఆంగ్లపదం ఏ లాటిన్ పదం నుంచి ఉద్భవించింది?

జ. 'కరేర్' అనే లాటిన్ పదం

2. లాటిన్ భాషలో 'కరేర్' అంటే?

జ. నడపడం

3. విద్యాబోధన ప్రక్రియలను ఇముడ్చుకొని గమ్యాన్ని చేరుకోవడానికి తోడ్పడేది?

జ. పాఠ్యప్రణాళిక

4. పాఠ్యప్రణాళిక విషయం, వనరులు, సామాగ్రి, బోధనా పద్ధతులు కలిగిన ఓ సంపూర్ణ ఛాయ సామస్త్యం. దీని ద్వారా విద్య ఆశయాలు సాధిస్తారు అని నిర్వచించింది?

జ. NSSE Year Book 1960

5. ఉపాధ్యాయుడు ఆశించిన లక్ష్యాలను విద్యార్థులు సాధించడం కోసం ఉపాధ్యాయుడు పాఠశాలలో నిర్వహించే కృత్యాల కార్యక్రమమే పాఠ్యప్రణాళిక అని నిర్వచించింది?

జ. హిడస్ట్, పీటర్స్

6. ఉపాధ్యాయుడు పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్య సముదాయం పాఠ్యప్రణాళిక అన్నది?

జ. స్పియర్స్

7. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా విద్యార్థులను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరిక్యులం అని తెలిపింది?

జ. కన్నింగ్ హోమ్

8. తరగతి గదిలో బోధించాల్సిన విషయ పరిధిని తెలియచేసేది?

జ. సిలబస్

9. గణిత పరిభాషలో చెప్పాలంటే సిలబస్ అనేది పాఠ్యప్రణాళికకు?

జ. ఉపసమితి అవుతుంది

10. జీవశాస్త్ర పాఠ్యప్రణాళికా రచనకు కావాల్సిన అంశాల గురించి వివరించింది?

జ. ఎడ్వర్డ్ విక్టర్

SAKSHI

11. ఎవరి ప్రకారం పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావం అనే మూడు అంశాలను పరిగణించాలి?

జ. డబ్ల్యు.జె.జాకబ్సన్

12. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన మౌలిక అంశాల గురించి పేర్కొన్నది?

జ. జాతీయ విద్యా విధానం, 1986

13. NCERT రూపొందించిన మార్గదర్శక సూత్రాలననుసరించి సవరించిన విద్యాప్రణాళిక ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

జ. 1993 – 94

14. ప్రాథమిక భావాల అవగాహనకు కనీస ప్రవర్తనా సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు తప్పనిసరిగా అభ్యసించాల్సిన విషయాలను ఏమంటారు?

జ. మూల పాఠ్య ప్రణాళిక

15. ప్రవర్తనా సామర్థ్యాలను వృద్ధి చేసే అభ్యసనానుభవాల సమూహాన్ని ఏమంటారు?

జ. మూల పాఠ్య ప్రణాళిక

16. దేశమంతా ఒకే మూల పాఠ్య ప్రణాళిక ఉండాలని సూచించిన కమిషన్?

జ. 1986 జాతీయ విద్యా విధానం

17. ఎంతశాతం మంది పాఠ్యప్రణాళిక స్థానిక అవసరాలకు అనుగుణంగా రచించాలని సూచించారు?

జ. 20 శాతం

18. పాఠ్య ప్రణాళిక నిర్మాణ సూత్రాలు ?

జ. 1) శిశు కేంద్రిత సూత్రం 2) సమాజ కేంద్రీకృత సూత్రం 3) సమైక్యతా సూత్రం
4) కృత్య కేంద్రీకృత సూత్రం 5) పరిరక్షణ సూత్రం 6) సృజనాత్మక సూత్రం
7) దూరదృష్టి సూత్రం 8) మార్పునకు అనువుగా ఉండడం
9) అనుభవ సామస్త్య సూత్రం 10) వ్యవస్థీకరణ సూత్రం

19. ప్రకృతివాదం అధికంగా ప్రాధాన్యతనిచ్చిన సూత్రం?

జ. శిశుకేంద్రిత సూత్రం

20. పాఠ్య ప్రణాళికలో విద్యార్థులను ఇమడ్చడం గాక, విద్యార్థుల కోసం పాఠ్య ప్రణాళిక రూపొందించాలి అని పేర్కొన్నది?

జ. బ్రూబేకర్

SAKSHI

21. పాఠ్య ప్రణాళిక నిజజీవితం నుంచి వేరు చేసినట్లుగా ఉంది అని పేర్కొన్నది?
జ. మాధ్యమిక విద్యా కమిషన్

22. పాఠ్యప్రణాళికలో విషయం ఎక్కువ, విలువ తక్కువగా ఉండి, మూర్తిమత్వ వికాసానికి దోహదం చేయడం లేదు అని పేర్కొన్నది?
జ. మాధ్యమిక విద్యా కమిషన్

23. సైన్స్ పురోగమనం వల్ల పాఠశాలలకు, విశ్వవిద్యాలయాలకు దూరం పెరిగిందని పేర్కొన్నది?
జ. కొఠారి కమిషన్

24. జ్ఞాన విస్ఫోటనానికి అనుగుణంగా ఆయా శాస్త్రాల్లో ప్రాథమిక అంశాలను పాఠ్యప్రణాళికలో తిరిగి రూపొందించలేకపోయిందని పేర్కొన్నది?
జ. కొఠారి కమిషన్

25. పాఠ్యప్రణాళిక విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రశ్నించే ధైర్యం, విషయ స్పష్టతను పెంచేదిగా ఉండాలని పేర్కొన్నది?
జ. జాతీయ విద్యా విధానం, 1986

26. పాఠ్యప్రణాళిక రూపొందించే ముందు చేసే మూల్యాంకనం?
జ. ప్రారంభ మూల్యాంకనం

27. ఏ మూల్యాంకనం వల్ల తరగతి స్థాయి, అందించాల్సిన విషయ జ్ఞానం తెలుస్తాయి?
జ. ప్రారంభ మూల్యాంకనం

28. పాఠ్య ప్రణాళికను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నపుడు ఉపయోగించే మూల్యాంకనం?
జ. రూపణ మూల్యాంకనం

29. పాఠ్యప్రణాళిక తుదిరూపునకు వచ్చిన తర్వాత చేసే మూల్యాంకనం?
జ. సంకలన మూల్యాంకనం

30. పాఠ్యప్రణాళిక అమల్లో ఉన్నప్పుడు ఏప్పటికప్పుడు నిరంతరం జరిపే మూల్యాంకనం?
జ. నిరంతర మూల్యాంకనం

31. ఓ శీర్షికకు సంబంధించిన విషయాన్ని అంచెలంచెలుగా పాఠ్య ప్రణాళికలో అభివృద్ధి చెందించే పద్ధతి?
జ. ఏకకేంద్ర పద్ధతి

32. ప్రారంభ దశలో విషయాన్ని సూక్ష్మంగా అందించి, తరువాత దశల్లో అదే విషయానికి చెందిన ఎక్కువ జ్ఞానం అందించడం ఏ పద్ధతిలో జరుగుతుంది?

జ. ఏకకేంద్ర పద్ధతి

33. మన రాష్ట్రంలో ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలలోని పాఠ్యప్రణాళికలో అమలవుతున్న పద్ధతి?

జ. ఏకకేంద్ర పద్ధతి

34. Known to Unknown అనే మనోవిజ్ఞాన సూత్రానికి అనుగుణమైన పద్ధతి?

జ. ఏకకేంద్ర పద్ధతి

35. ఏ పద్ధతి ద్వారా కిందటి సంవత్సరంలోని విషయాలను పునశ్చరణ చేసుకోవడానికి వీలవుతుంది?

జ. ఏకకేంద్ర పద్ధతి

36. పాఠ్యాంశం మళ్లీ మళ్లీ చదవడం వల్ల విసుగు పుడుతుందనే లోపం కలిగిన పద్ధతి?

జ. ఏకకేంద్ర పద్ధతి

37. ఏ పద్ధతిలో విద్యార్థి తరగతిలోని పూర్తి అంశాన్ని నేర్చుకోలేడు?

జ. ఏకకేంద్ర పద్ధతి

38. విజ్ఞాన శాస్త్ర విషయాలను శాఖలుగా కాక కొన్ని అంశాలుగా విభజించడాన్ని ఏమంటారు?

జ. శీర్షికా విధానం లేదా అంశాల పద్ధతి

39. ఏ పద్ధతి వల్ల పాఠ్యాంశానికి అన్ని శాఖల విజ్ఞానం పొందు పరుస్తారు?

జ. శీర్షికా విధానం

40. అంశాల పద్ధతిలోని పాఠ్యాంశాలను ఎన్ని విధాలుగా విభజించారు?

జ. 1) జీవన కేంద్రిత అంశాలు 2) పరిసర కేంద్రిత అంశాలు 3) పరిసర జీవన కేంద్రిత అంశాలు

41. విజ్ఞానశాస్త్రం నిర్మించిన ప్రపంచం, గాలి, నీరు, ఆహారం, రోగాల నుంచి రక్షణ, ఖనిజ వనరులు మొదలైన అంశాలు శీర్షికా విధానంలో ఏ అంశాలకు చెందినవి?

జ. జీవన కేంద్రిత అంశాలు

42. వాతావరణం, నీరు, కాంతి, పని–శక్తి, భూమిఉపరితలం వంటివి ఏ అంశాలకు చెందాయి?

జ. పరిసర కేంద్రిత అంశాలు

43. పరిసర జీవన కేంద్రిత అంశాలు?

జ. విజ్ఞాన శాస్త్రం నిర్మించిన ప్రపంచం దేహం పనిచేసే విధానం
జీవశాస్త్ర వనరులను జీవితాన్ని మెరుగుపరుచుకోవడానికి ఉపయోగించడం.

44. విజ్ఞానశాస్త్రంలోని వివిధ శాఖల మధ్య సన్నిహితమైన ఏకత్వాన్ని తీసుకోవచ్చే పాఠ్యప్రణాళిక పద్ధతి ఏది?

జ. అంశాల పద్ధతి

45. ఏదైనా పుస్తకాన్ని మూల్యాంకనం చేయడానికి ఏ స్కేలు ఉపయోగించి మనకు మూల్యాంకన మాపనాన్ని తయారు చేసుకోవచ్చు?

జ. 3 లేదా 5 పాయింట్ స్కేలు

46. ఏ విభాగంలో శాస్త్రీయ జ్ఞానాన్ని భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం మొదలైన శాఖలుగా విడగొట్టి బోధిస్తారు?

జ. శీర్షికా విధానం

47. బోధన విషయ ప్రాధాన్యతగా తప్ప విద్యార్థి కేంద్రంగా జరగదు అనే పరిమితి ఏ పాఠ్య ప్రణాళిక పద్ధతిలో ఉంది?

జ. అంశాల పద్ధతి

48. ఏ పద్ధతిలో ఓసారి ఎంచుకున్న పాఠ్యాంశం తరువాత తరగతుల్లో తిరిగి బోధించరు?

జ. శీర్షికా పద్ధతి

49. ఏ పద్ధతిలో విషయం లేదా ఉత్పత్తి కంటే ప్రక్రియకు ప్రాధాన్యం ఇస్తారు?

జ. ప్రక్రియ పద్ధతి

50. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, ఖచ్చితంగా జరగటానికి తోడ్పడే ప్రక్రియ?

జ. ప్రక్రియ పద్ధతి

51. అమెరికాలో 1962-68లో అమలు పరిచిన Science A Process Approach (SAPA)ను ప్రతిపాదించింది?

జ. జాన్ ఆర్ మేయర్

52. బోధనలో కృత్యాలకు శాస్త్రజ్ఞులు చేసే పనులతో సామ్యం ఉండడం అనేది ఏ పాఠ్య ప్రణాళిక పద్ధతి?

జ. ప్రక్రియ పద్ధతి

53. ప్రామాణిక నిర్వచనాలు, ప్రాక్కల్పనలు రూపొందించడం అనే నైపుణ్యాలు విద్యార్థులలో పెంపొందించడానికి ఏ విధానం తోడ్పడుతుంది?

జ. ప్రక్రియ పద్ధతి

54. శాస్త్ర పరిజ్ఞానానికి పునాదులు?

జ. భావనలు

55. సత్యాలను తార్కిక క్రమంలో అమర్చడం ద్వారా దేనిని అభివృద్ధి చేయవచ్చు?

జ. భావనను

56. 1969లో అమెరికాలో ప్రవేశపెట్టిన COPEవ ఆధారంగా ఏ పద్ధతి అభివృద్ధి చెందింది?

జ. భావన పద్ధతి

57. COPES అంటే ?

జ. Conceptually Oriented Programme in Science

58. పాఠ్యప్రణాళిక నిర్మాణంలో ఏ పద్ధతిని ఆధునిక పోకడ అని చెప్పవచ్చు?

జ. సమైక్య లేదా శాకాంతర పద్ధతి

59. ఏ పద్ధతి ద్వారా వివిధ సబ్జెక్టుల మధ్య సహసంబంధాన్ని ఏర్పరచడం ద్వారా విద్యార్థులలో చక్కని అవగాహనను తీసుకురావచ్చు?

జ. సమైక్య పద్ధతి

60. గాంధీజి ప్రతిపాదించిన బేసిక్ విద్యా విధానంలో మూల సూత్రం?

జ. సహ సంబంధం

61. యూనిట్ వ్యవస్థాను వృద్ధిపరిచినవారు?

జ. మారిషస్

62. ఒకదానితో ఒకటి సంబంధం కలిగి, ఓ ప్రధానాంశం చుట్టూ అల్లిన రెండు గాని, అంతకంటే ఎక్కువ పాఠాల సముదాయం?

జ. యూనిట్

63. యూనిట్‌లోని రకాలు?

జ. 1) మూలాధారమైన యూనిట్ 2) బోధనా యూనిట్

64. బోధన యూనిట్‌ను నిర్మించడానికి అవసరమైన కృత్యాలు, సమాచారం నిల్వ చేసే రిజర్వాయర్?

జ. మూలాధారమైన యూనిట్

65. ఏ యూనిట్‌లో తక్కువ వ్యాప్తి క్షేత్రం ఉండి, తక్కువ విషయాన్ని ఓ కాల పరిమితిలో పూర్తి చేస్తారు?

జ. బోధనా యూనిట్

66. పాఠ్య ప్రణాళికలోని కొంత పాఠ్య విషయాన్ని తీసుకుని ఏర్పరిచిన యూనిట్?

జ. పాఠ్య విషయపు యూనిట్

67. పాఠ్యప్రణాళికలోని కృత్యాల వికాసాన్ని దృష్టిలో ఉంచుకొని విభజించిన యూనిట్‌లు?

జ. అనుభవపు యూనిట్‌లు

68. యూనిట్‌లోని దశలు?

జ. 1) ప్రేరణ 2) సంకీర్ణ సృష్టి 3) నేపథ్యాన్ని కనుక్కోవడం 4) కొత్త అనుభవాలను హాజరు పరచడం 5) అభ్యసనాల నిర్వహణ 6) విషయాల సంగ్రహణ 7) పునర్విమర్శ సాధకం 8) మూల్యాంకనం

69. ఎంపిక చేసిన విషయాన్ని దాని చరిత్ర ఆధారంగా అమర్చే పద్ధతి?

జ. చారిత్రక పద్ధతి

70. సూక్ష్మజీవులు అనే పాఠ్యాంశాన్ని లీవెన్‌హుక్, పాశ్చర్, లిస్టర్ వంటి శాస్త్రజ్ఞులతో ముడిపెట్టడం ఏ పాఠ్య ప్రణాళిక పద్ధతి ద్వారా వీలవుతుంది?

జ. చారిత్రక పద్ధతి

71. విషయాలను ఏ క్రమపద్ధతిలో అమర్చినప్పటికి అర్థవంతంగా, ప్రయోజనంగా ఉండే పద్ధతి?

జ. తార్కిక క్రమ పద్ధతి

72. కణం,కణజాలం,అవయవం,అవయవ మండలాలు, జీవులు అనే క్రమంలోఅధ్యయనం చేయడం?

జ. తార్కిక పద్ధతి

73. తెలిసిన విషయం నుంచి తెలియని, మూర్త విషయం నుంచి అమూర్త విషయాలను బోధించడం ఏ పద్ధతి అవుతుంది?

జ. తార్కిక క్రమ పద్ధతి

74. రుతువులను, మాసాలను అనుసరించి ఆయా కాలాల్లో అపుడు లభించే వృక్ష, జంతు జాలాలు, వాటి జీవక్రియల ఆధారంగా పాఠ్యప్రణాళికను తయారుచేసే విధానాన్ని ఏమంటారు?

జ. రుతుక్రమ అమరిక విధానం

75. విద్యార్థికి, ఉపాధ్యాయుడికి మధ్య సంధానకర్త?

జ. పాఠ్య పుస్తకం

76. ఏ సంస్థ స్థాపన వల్ల పాఠ్య పుస్తక ప్రచురణలో మార్పు వచ్చిందని చెప్పవచ్చు?

జ. NCERT, 1961

77. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌలిక బోధనోపకరణం. ఇది మొత్తం తరగతి గదికి ఉపయోగపడుతుంది అని పేర్కొన్నవారు?

జ. సింప్సన్

78. ఎవరి ప్రకారం పాఠ్యపుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం?

జ. గూడ్స్ విద్యా డిక్షనరీ

79. జీవశాస్త్రానికి కుటీర పరిశ్రమలతో, సామాజిక, భౌతిక పర్యావరణంతో సహసంబంధం ఏర్పర్చేది?

జ. జీవశాస్త్ర పాఠ్యపుస్తకం

80. పాఠ్య పుస్తక రచయితకు బోధనలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?

జ. 5 సంవత్సరాలు

81. పాఠ్యగ్రంథ మూల్యాంకానికి ఉపయోగపడే మాపనులు?

జ. 1) వోగెల్ స్పాట్‌చెక్ ఇవాల్యుయేషన్ స్కేల్ – చెక్‌లిస్ట్

2) హంటర్స్ స్కోరు కార్డు

SAKSHI